# ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



వీరబల్లి.డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండలంలో బుదవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిపి రాజేంద్రనాద్‌రెడ్డి, వైసిపి నాయకులు వీరనాగిరెడ్డి, ఫారెస్ట్ అధికారులు ఆద్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కస్తూరిబా బాలికల పాఠశాలలో మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. అదే విధంగా అక్కడ ఉన్న విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సుబ్బరామరాజు, మాజీ ఎంపిపి నాగభూషణం, ఫారెస్ట్ రెయింజ్ అధికారి పీరయ్య, వైసిపి నాయకులు సుబ్బరామరాజు, శ్రీరాములు రెడ్డి, అభిమానులు, కార్యకర్తలు, ఫారెస్ట్ సిబ్బంది, ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**గాలివీడులో.....**

మండల కేం ద్రం గాలివీడు 2 సచివాలయంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం వైకాపా నాయకులుతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొన్న వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు ఖాదర్‌మోహిద్దీన్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మాట తప్పని నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తంగాల గోపాల్, సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, విశ్వనాధరెడ్డి, పరుశురాం, మురళీధర్‌రెడ్డి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

**టి.సుండుపల్లిలో......**

సుస్థిర పరిపాలన చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పొలిమేరపల్లి పంచాయతీ సర్పంచ్ సుజాతమ్మ అన్నారు. బుధవారం స్థానిక సచివాలంయలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నవరత్నాలను ప్రవేశబెట్టి అన్ని రకాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సోమశేఖర్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలాగే అన్నమయ్య జిల్లా సుండుపల్లిలో ప్రజా రధసారధి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి జన్మదిన వేడుకలు మాజీ మండల అద్యక్షురాలు వై.అజంతమ్మ మండల వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు వైసిపి నాయకులు కార్యకర్తల ఆద్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులతో ప్రభుత్వ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. వారి వెంట మండల కన్వీనర్ ఆనందరెడ్డి, ఉపాధ్యక్షురాలు రెడ్డెమ్మ, సర్పంచ్ రమాజయచంద్ర, మోహన్‌రెడ్డి, ఆరంరెడ్డి, కరీంబాషా, బాబురెడ్డి, చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎన్నిక

### నూతన చైర్‌పర్సన్‌గా దీపం లక్ష్మీదేవి

### వైస్‌ఛైర్మన్‌గా ముమ్మడి శ్రీధర్ రెడ్డి

సిద్దవటం, డిసెంబర్ 21 ప్రభాతవార్త :



మండల పరిధిలోని సిద్దవటం వ్యవసాయ మార్కెట్ కార్యాల యంలో బుధవారం సిద్ధవటం వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి టి. సుజాత అధ్యక్షతన పాలకవర్గం చైర్ పర్సన్‌గా దీపం లక్ష్మీదేవి వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి డైరెక్టర్లుగా భాస్కర్ రెడ్డి యానాదిరెడ్డి కౌసల్య ప్రసాద్ అనసూయమ్మ ధనలక్ష్మి కృష్ణయ్య షేక్ బాబ్జి సావిత్రమ్మ నరసింహులు లక్ష్మమ్మ నాగం మురళీమోహన్ రెడ్డి డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రమాణ స్వీకారం చేశారు నూతన చైర్పర్సన్ దీపం లక్ష్మీదేవి పాలకవర్గానికి శాలువా తో సత్కరించి పూలమాలలు వేశారు ఈ సందర్భంగా విలేకరులతో మార్కెట్ కమిటీ చైర్మన్ దీపం లక్ష్మీదేవి మాట్లాడుతూ నిరంతరం మాకు వచ్చిన నిధులతో రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలతో రైతుల కోసం రైతుల సంక్షేమం కృషి చేస్తామన్నారు అలాగే ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని తద్వారా ప్రభుత్వం ద్వారా అందించే సబ్సిడీలను మరియు క్రాప్ ఇన్సూరెన్స్ పొందవచ్చు అన్నారు. ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో ఆర్బీకే కార్యాలయం ఉంటుందని వారి సూచనల సలహాల మేరకు ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథకాలతో పాటు పంటల సాగులో అవసరమైన సస్యరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై త్వరితగతన తెలుసుకునేందుకు వీలు పడుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ దీపం లక్ష్మీదేవి తెలిపారు రాజంపేట శాసనసభ్యులు మేడ వెంకట మల్లికార్జున్ రెడ్డి ఎంపి మిథున్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మండల ఇంచార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి సహకారంతో సిద్దవరం వ్యవసాయ కమిటీ నూతన పాలకవర్గం ఏర్పాటు చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కె.వి సుబ్బయ్య వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు పల్లె సుబ్బారామి రెడ్డి పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంగసముద్రం పంచాయతీ పార్కు ప్రారంభం

### వైఎస్. జగన్ పుటినరోజు వేడుకలు

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 21ప్రభాతవార్త:



రంగసముద్రం పంచాయతీ యందు సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి పర్యవేక్షణలో బుధవారం ఏర్పాటు చేసిన ఆహ్లాదకరమైన ఉద్యానవనాన్ని శాసన మండలి సభ్యులు డి.సి. గోవిందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఆహార భద్రత ఛైర్మెన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జునరెడ్డిలు రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. తదుపరి అభిమానుల కోలాహాలాల మధ్య కేక్ కట్ చేసి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగసముద్రం పంచాయతీలో ఏర్పాటు చేసి ఈ పార్కు ఒక కానుక లాంటిదన్నారు. పార్కు కాస్త దూరమైన పార్కు చుట్టూ త్వరలో నివాసాలు ఏర్పడతాయని పార్కుకు ఓసైడ్ ప్రకృతి సిద్ధమైన ఒక ఎత్తైన తిప్ప చెరువు మనస్సును ఆకట్టుకుంటాయన్నారు. జగన్ పుట్టిన రోజు సందర్భంగా ఫౌండేషన్ ఫర్ చి ల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాపకులు చిత్తా థామస్‌రెడ్డి, డాక్టర్ గీత ఏరువా సహకారంతో 300 దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శారదమ్మ, ఈశ్వరమ్మ, జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, మండల వైస్ ఎంపిపిలు సి. బాష, చెన్ను రాజశేఖర్, చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, సాయినాథ్‌రెడ్డి, చాపాటి నారాయణ రెడ్డి, ఎక్కువ సంఖ్యలో వైఎస్సార్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

బద్వేలు అర్బన్, డిసెంబరు 21 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 50వ జన్మ దినోత్సవం పురస్కరించుకొని మున్సిపాలిటీలోని 17వ వార్డు సచివాలయం వద్ద వార్డులోని వాలంటీర్ల ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ దుద్దుకూరు సత్యనారాయణ, 16వ వార్డు ఇన్‌ఛార్జ్ నిమ్మకాయల గురివిరెడ్డి, శివారెడ్డి, సరిటాల మౌలాలి, మాజీ కౌన్సిలర్ వెంకట సుబ్బయ్యతో పాటు పలువురు పాల్గొని కేక్ కట్ చేసి, అనంతరం ముఖ్యమంత్రి అందిస్తున్న సుపరిపాలన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు నాయకులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌తోనే సుపరిపాలన

కాశినాయన, డిసెంబరు 21 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డితోనే సుపరిపాలన జరుగుతుందని వైఎస్సార్ సీపీ కన్వీనర్ విశ్వనాథ రెడ్డి, జడ్పీటీసి సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సామాజిక సాధికారత సాధించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని, ఇటువంటి జన్మదిన వేడుకలను చిరకాలం జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బాలమ్మ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్, ప్రభాకర్ రెడ్డి, రఘురామిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, విచారణ గురువులు దేవరాజు, ఆశ్రమ నిర్వాహకులు సిస్టర్ తెరేసమ్మ, పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సి.ఎం. జన్మదిన వేడుకలు

పెద్దతిప్పసముద్రం, డిసెంబర్ 21 ప్రభాతవార్త



ప్రజల కోసమే నిరంతరం శ్రమించే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరూ ఆశీర్వదించాలని ఈరోజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పట్ల సీఎం కృషి చేస్తున్నారని మూడున్నర సంస్థ కాలంలో ప్రజలకు ఎనలేని సేవలు అందించారని ఏ గ్రామంలో చూసిన అభివృద్ధి వైపు పయనిస్తుందని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి తెలిపారు. పోతుపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న రెడ్డప్ప రెడ్డి కుమారుడు కొటాలలోని నారాయణస్వామికు 50 వేల రూపాయలు వారి నివాసానికి వద్దకు వెళ్లి తన వంతు సహాయంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి బుధవారం అందజేశారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలను వైసిపి నాయకులు. అభిమానులు. ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తుమ్మరకుంట సర్పంచ్ లోకేష్ రెడ్డి. ఎంపీపీ మహమ్మద్. జెడ్పిటిసి ఉంగరాల శివన్న. సర్పంచులు సుబ్బిరెడ్డి రహమతుల్లా భాస్కర్ నాయుడు శ్రీదేవి రామకృష్ణ.పూల గిరీష్. శ్రీరామ్ రెడ్డి.వైసిపి నాయకులు కొండా సిద్ధార్థ. రవిచంద్ర రెడ్డి.కుంచె శ్రీనివాసులు.ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి. మాజీ సర్పంచ్ మల్లెల వెంకట ఎంపీటీసీ రవి. ఆర్డబ్ల్యూఎస్ మెకానిక్ చంద్ర. కార్యం చంద్ర. సయ్యద్ బాషా. మంజునాథ ఎంపీడీవో గిరిధర్ రెడ్డి. ఏవో ప్రేమలత. సింగల్ విండో సుబ్రహ్మణ్యం రెడ్డి.సుబ్బురం. ఏటీఎం సాంబశివ. హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు. ఎంఈఓ నారాయణ. కో ఆప్షన్ ఖాదరవల్లి.వైసీపీ నాయకులు బాంబుల శివారెడ్డి. ఎం ఎన్ వెంకటరమణ వెంకట్ రెడ్డి. సాధిక్ భాష. సచివాలయాల సెక్రటరీలు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## మార్చిలోగా రూ.3.25లక్షల పరిహారం ఇస్తాం

**- గడపగడపకు వైకాపా కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**

కొండాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త :



మార్చిలోగా రూ.3.25లక్షల పునరావాస పరిహారం మొదటివిడత ముంపు గ్రామాలకు ఇస్తామని జమ్మలమడుగు ఎమ్మెల్యే మూలి సుధీర్‌రెడ్డి అన్నారు. కొండాపురం మండలంలోని ఓబన్నపేట సచివాలయ పరిధిలోని గండ్లూరు గ్రామంలో గడపగడపకు వైకాపా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజలు ఎన్నికలకు ముందు రూ.3.25లక్షలు పరిహారం ఇస్తామని హామీఇచ్చారన్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా మార్చిలోగా ఇస్తామని, ఇదివరకే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లానని, ఆయన కూడా సానుకూలంగా స్పందించి ముంపు వాసులకు ఎంతచేసినా తక్కువేనని, హామీ ప్రకారం పునరావాస ప్యాకేజీ ఇస్తామని చెప్పారన్నారు. పెండింగ్ ఏమైనా ఉంటే గత పాలకులు చేసిన పనికి ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నామని, అవి కూడా జిల్లా కలెక్టరు, సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను వివరించి పరిహారం వచ్చేలా చూస్తామన్నారు. మధ్యాహ్నం గండ్లూరు వైకాపా నాయకుడు బాలనాగిరెడ్డి ఇచ్చిన విందుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గండ్లూరు బాలనాగిరెడ్డి, నారాయణరెడ్డి, పొట్టిపాడు రాజారెడ్డి, పెద్దిరెడ్డి, చౌటపల్లె రామసుబ్బారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, రేగడిపల్లె సర్పంచి నాగేశ్వర్‌రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## యువ పురస్కార్‌కు రామకృష్ణారెడ్డి ఎంపిక

**- కేంద్ర మంత్రి చేతుల మీదుగా అందుకోనున్న జిల్లా యువకుడు**


పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 21ప్రభాతవార్త:



సమాజ హితమే తన అభిమతంగా పరుల సేవే పరమాధిగా గత 12 ఏళ్లుగా నిర్విరామంగా సమాజ సేవ చేస్తున్న యువకుడి సేవలను గుర్తింపు లభించింది. దేశంలోనే అతిపెద్ద అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) విద్యార్థి సంస్థ ప్రతి ఏటా రాష్ట్రంలో కేవలం ఒకరికి మాత్రమే ప్రతిష్టాత్మకంగా అందించే జనమంచి గౌరిశంకర్ యువ పురస్కారానికి వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి ఎంపిక కావడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా అందించే ఈ అవార్డుకు మన జిల్లా నుండి రామకృష్ణారెడ్డి ఎంపిక కావడం పట్ల ఆ సంస్థ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## చేతుల శుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు దరిచేరవు

**- మెప్మా అధికారి అయ్యవారయ్య**



బద్వేలు అర్బన్, డిసెంబరు 21 ప్రభాతవార్త :

చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధులు దరి చేరకుండా ఉండవచ్చని మెప్మా అధికారి అయ్యవారయ్య అన్నారు. ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా స్థానిక పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన పలువురు ద్వాక్రా మహిళలతో మెప్మా అధికారి అయ్యవారయ్య మాట్లాడుతూ రోజు రోజుకూ పెరుగుతున్న వైరస్‌ల ప్రభావం వలన మానవాళి మనుగడే ప్రశ్నార్థకంగా మారిన ప్రస్తుత రోజులలో ఆరోగ్యంగా ఉండాలంటే ఆరు రకాలుగా చేతులను శుభ్రం చేసుకోవడం అవసరం అన్నారు. రోజువారీ కార్యక్రమాలలో భాగంగా చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఏదైనా ఆహారం తీసుకునే ముందు చేతులను పరిశుభ్రం చేసుకొని తినాలన్నారు. కుటుంబంలోని మహిళలే కాకుండా కుటుంబ సభ్యులందరూ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అనంతరం పలు రకాలుగా వారు మహిళలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం పుర వీధులలో చేతుల శుభ్రతపై ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఓలు సావిత్రి, శ్రీదేవి, సుల్తాన, హెచ్‌ఆర్‌పి కుమారి, ఆయిషా, సత్య, సంగీత, ఆర్‌పిలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో ఘనంగా ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

ఒంటిమిట్ట డిసెంబర్21 ప్రభాతవార్త:



కేకు కట్ చేస్తున్న ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఒంటి మిట్టలో బుధవారం సిద్దవటం మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ముమ్మడి శ్రీధర్‌రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బారీ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, గోల్లపల్లి స ర్పంచ్ లక్ష్మినారాయణరెడ్డి, గంగపేరూరు సర్పంచ్ ఓబుల్‌రెడ్డి, వైకాపా నాయ కులురామిరెడ్డి, మల్‌రెడ్డి, సుబ్బారెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

## సంక్షేమ పథకాలు అమలులో రికార్డు సాధించిన సీఎం జగన్

**సీఎం జగన్ జన్మదిన సందర్భంగా కేక్ కట్‌చేసిన మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి**

రాయచోటి టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మాట తప్పని నేత సిఎం జగన్ అని మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి నియోజకవర్గంలో వైఎస్సార్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అద్యక్షుడు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆద్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణం లోనూ జగనన్న మహిళామార్ట్‌లోనూ ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో, బస్‌స్టాంట్ సర్కిల్‌లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్యక్రమంలోనూ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, కౌన్సిలర్, వైఎస్ఆర్‌సిపి నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ చెదరని చిరునవ్వే ఆయుదంగా బలహీన వర్గాల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సిఎం జగన్ నడిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహామాన్, జెడ్పిటిసి వెంకటేశ్వరరెడ్డి, వైఎస్ఆర్‌సిపి మదనపల్లి నియోజకవర్గ పరిశీలకులు హబీబుల్లాఖాన్, బేపారిమహమ్మద్‌ఖాన్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తబ్రేజ్‌ఖాన్, జిన్నా షరీఫ్, కొలిమి చాన్‌బాష, జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యులు జాకీర్ హుస్సేన్, నవరంగ్ నిస్సార్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు చెన్నూరు అన్వర్ బాష, విజయభాస్కర్, ఆసీఫ్‌అలీఖాన్, రియాజ్, పాల్గొన్నారు.

## రక్తదానం ఒక ఆరోగ్యకరమైన అలవాటు

రాయచోట, డిసెంబర్ 21 ప్రభాతవార్త



యువత రక్తదానం ఒక ఆరోగ్యకరమైన అలవాటుగా చేసుకోవాలని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ చైర్మన్ బేపారి మహమ్మద్ ఖాన్ అభిప్రాయపడ్డారు. శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు బుదవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆద్వర్యంలో దీప బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో నిర్వహించిన రక్తదాన శిభిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ హాస్పిటల్ చైర్మన్ బేపారి మహమ్మద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో రక్తదానం ఒక సామాజిక అవసరమని అభిప్రాయపడ్డారు. రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ సహకరించిన శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని కావున విద్యార్థులు సమాజంలో ప్రజలకు రక్తదానం, అవయవదానంపై అవగాహన కల్పించి యువత స్వచ్చందంగా రక్తదా నం కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు డా.లక్ష్మీప్రసాద్, దీపబ్లడ్ బ్యాంక్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సి.ఎం. జన్మదిన వేడుకలు


రామసముద్రం, డిసెంబర్ 21 ప్రభాతవార్త :



రామసముద్రం మండల బార్డర్ కర్ణాటక రాష్ట్రంలో ఘనంగా సిఎం జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు శ్రీనివాసపురం సోమయాజులపల్లె లో ఘనంగా నిర్వహించడం జరిగింది బాణా సంచాలు బళ్లారి డ్రమ్స్ వాయిద్యాల నడుము జన్మదిన వేడుకలు జరిగింది ఈ వేడుకకు కర్ణాటక వైస్సార్సీపీ నాయకులు ఆధ్వర్యంలో జరిగింది ఈ, సుధీర్ రెడ్డి, వినోద్, బాలకృష్ణ రెడ్డి, గోపాల్ రెడ్డి, దొడ్డి పల్లె ఆనంద, వెంకటేష్ రెడ్డి, అవణి విజయ్, ఎలకపల్లె సర్పంచ్ విజయ్, చరణ్, సతీష్ రెడ్డి, ఈశ్వర్, రవి, కృష్ణ, కర్ణాటక వైస్సార్సీపీ అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు,

## జగన్ ప్రభుత్వంలో రాష్ట్రానికి ఇదేం కర్మ

పెద్దతిప్పసముద్రం, డిసెంబర్ 21 ప్రభాతవార్త



వైసిపి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని టిడిపి నాయకులు మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి అన్నారు. పిటిఎం మండలానికి చెందిన గత రెండు రోజులుగా తుమ్మరకుంట. కాట్నగల్లు గ్రామ పంచాయతీల్లో టిడిపి మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం భాగంలో తెలుగుదేశం జెండాలు ఇదేమి ఖర్మ ఫ్లెక్సీలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు గ్రామస్తులతో మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు.ఆర్టీసీ బస్ టికెట్లు. నిత్యవసర వస్తువులపై అధిక ధరలు వైసీపీ ప్రభుత్వం పెంచి ప్రజలకు మోసం చేస్తుందని వారు విమర్శించారు. జగన్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుందని రానున్న రోజుల్లో ప్రజలే వైసిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి మండల కార్యదర్శి శివానంద కార్యనిర్వక కార్యదర్శి మస్తాన్ మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప. టిడిపి సీనియర్ నాయకులు కట్టా సురేంద్ర నాయుడు. మద్దయ్య గారి పల్లి హరి. యువ నాయకులు మనోజ్ జయంత్ రెడ్డి. మాజీ సర్పంచి నారాయణ ఫక్రుద్దీన్ వినోద్ టిడిపి నాయకులు.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన అవసరం

**ఎపిజిబి రీజనల్ మేనేజర్ వెంకటరమణ**



రాజంపేట అర్బన్, డిసెంబరు 22 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజల్లో బ్యాంకుల పథకాలు, లావా దేవీల్లో ఆర్థికపరమైన అంశాలు, అక్షరాస్యతతో ముడిపడి ఉంటాయని, ప్రతిఒక్కరికి వీటిపై అవగాహన అవసరమని ఎపిజిబి రీజనల్ మేనేజర్ వెంకటరమణ పేర్కొన్నారు. పుల్లంపేట మండలంలోని ఎగువరెడ్డిపల్లె గ్రామంలో ఎపిజిబి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును నిర్వహించారు. కళాకారులు ఎపిజిబి కార్యక్రమాలపై కళా జాత ద్వారా లఘునాటికలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల ప్రాముఖ్యత, సైబర్ నేరాల పట్ల అవగాహన, జాగ్రత్తలు, రుణ పథకాలు, ఇన్సూరెన్స్ పథకాలు, బ్యాంకు సేవలపై వివరించారు. మేనేజర్ మూరి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు డిపాజిట్‌లపై అత్యధికంగా 7.60 శాతం వడ్డీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి, నోడల్ ఆఫీసర్ శేషుబాబు, విజయ్ కుమార్, శశికళ, జగ్గుబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతను మభ్యపెట్టి మోసం చేసిన ముఖ్యమంత్రి

**- తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి**

కమలాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:



సీఎం జగన్‌రెడ్డి నిరుద్యోగ యువతను పదే పదే ప్రత్యేక హోదా పేరుతో మభ్య పెట్టి మోసం చేస్తున్నారని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు ఉపాధి ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల కాలంలో జగన్ శంకుస్థాపన చేసి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 4 సంవత్సరాలు అవుతున్నా కడప ఉక్కు ఫ్యాక్టరీ స్థితిగతీ లేదన్నారు. నిరుద్యోగ యువత సమస్యపైన 23న తెలుగు యువత తరుపున వినతి పత్రం సమర్పిస్తామని పోలీసులు సహకరించాలన్నారు. కమలాపురం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందారని వైసీపీ ప్రభుత్వం చివరి దశలో కమలాపురం నియోజకవర్గంలో శిలాఫలకాల షో చేసి ప్రనజలను మభ్యపెట్టి మరోసారి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇక ఇన్ని మోసాలు ప్రజలు వద్ద సాగవని ఇక మీకు రాజకీయ సమాధి తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమలాపురం మండల కన్వీనర్ రాఘవరెడ్డి, వీఎన్‌పల్లి మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్‌బాషా, ప్రభాకర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, మాజీ ఆసుపత్రి చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, వీఎన్‌పల్లె మండల నాయకుడు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీనివాస కల్యాణం

**- భారీగా పాల్గొన్న గోవిందమాల దీక్ష భక్తులు**

కమలాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:



కమలాపురం పట్టణం సూర్య హైస్కూల్ మైదానంలో స్కూల్ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీనివాస కల్యాణం వైభవంగా జరిగింది. అర్చక బృందం వేద పండితులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవాలను కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అర్చకుల వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుము విష్వక్సే నారాధన, పుణ్యాహవచనం, కంకణదారణ, అగ్ని ప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మహాసంకల్పం, మంగళ సూత్రదారణ ఘట్టాలతో వేద మంత్రాలు పఠిస్తూ శాస్త్రోక్తంగా స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించారు. చివరిగా నక్షత్ర హారతి, మంగళహారతి, కార్యక్రమంలో కల్యాణం దిగ్విజయంగా ముగిసింది. శ్రీవారు, అమ్మవార్ల కల్యాణ ఘటాన్ని ప్రజలు, భక్తులు నేత్రపర్వంగా తిలకించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, టీడీపీ మండల నాయకులు రాఘవరెడ్డి, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాజగోపాల్‌రెడ్డి, హాస్పిటల్ మాజీ ఛైర్మన్ జంపాల నరసింహారెడ్డి, ఎం.మల్లికార్జున, ఇతర అధికార, అనధికార ప్రముఖులు, విశేష సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

కమలాపురం, డిసెంబరు 21, ప్రభాతవార్త:



కమలాపురం డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలు ముందస్తు క్రిస్మస్ వేడుకలు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థినిలు భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డిపుట్టిన రోజు వేడుకలు

ఒంటిమిట్ట, డిసెంబర్21 ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఒంటిమిట్టలో బుధవారం నిర్వహించారు.ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి ఆద్వర్యంలో స్దానిక ఎంపిడిఓ కార్యాలయంలో కేకు కట్ చేశారు. ఆనంతరం స్దానిక పిహెచ్‌సిలో రోగులకు పండ్లు పంఫిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత,ఎంపి టిసి నారాయణ రెడ్డి,నాయకులు గజ్జల శ్రీనివాసులరెడ్డి, టక్కోలి శివారెడ్డి, రామిరెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులరెడ్డి, సిగె బాస్కర్‌రెడ్డి, బుజ్జి, రోశయ్య, నాగేశ్వ ర్‌రెడ్డి, పల్లెల చంద్రా, వెంకట సుబ్బారెడ్డి, వెంకటకృష్ణరెడ్డి, తదితరుల పాల్గోన్నారు.

## వాహన పత్రాలు తప్పని సరిగా వుంచుకోవాలి

**యస్ఐ మదుసూదన్‌రావు**

ఒంటిమిట్ట, డిసెంబర్21 ప్రభాతవార్త:



వాహన దారులు తప్పకుండా వాహన పత్రాలను వుంచుకోవాలని యస్ఐ మదుసూదన్‌రావు తెలిపారు. బుధవారం సాయం త్రం ఆయన వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పత్రాలు సరిగా లేని వాహనాలకు జరిమానా విదించారు. వాహనదారులు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని నాణ్యతగా నిర్మించాలి

బ్రహ్మంగారి మఠం, డిసెంబరు 21 ప్రభాతవార్త :

బ్రహ్మంగారి మఠంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని నాణ్యతగా నిర్మించాలని, అందుకు అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శివ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నాడు-నేడు నిధులతో జరుగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని, త్రాగునీటి కుళాయిలు, మరుగుదొడ్లను, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించగా అదనపు తరగతి గదుల నిర్మాణం జరుగుతున్న రెండవ అంతస్తు నూతనంగా ఏర్పాటు చేసిన పిల్లర్ విరిగి కింద పడిందని, పిల్లర్‌కు ఏర్పాటు చేసిన కడ్డీలకు వెల్డింగ్ చేసి ఉన్నాయని, దీనిని బట్టి చూస్తే నిర్మాణం ఎంత నాసిరకంగా నిర్మిస్తున్నారో అర్థమవుతుందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గోవిందు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాహుల్, మండల కార్యదర్శి అజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ 50వ జన్మదినం సందర్భంగా 44వ డివిజన్ కార్పొరేటర్ వెల్లాల హేమలత డివిజన్ ఇన్‌చార్జి రామక్రిష్ణారెడ్డిలు పాఠశాల విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జె.జె. రెడ్డి, సి.హెచ్ సునీల్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

